క్లుప్తంగా

కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమాదేవి

మదనపల్లె రూరల్ : ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలిజేట్ క్రీడల్లో... కరాటే కుమితే 84 కిలోల విభాగంలో పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థి మజహర్ అలీ గోల్డ్ మెడల్ సాధించాడని ప్రిన్సిపాల్ సురభి రమాదేవి తెలిపారు. శనివారం కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించిన మజహర్ అలీని అభినందించారు. ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలు పాల్గొన్న కాలిజేట్ క్రీడా పోటీల్లో కళాశాల మొదటి సంవత్సరం బీబీఏ విద్యార్థి జి.మజహర్అలీ ఉత్తమ ప్రతిభ కనపరిచి గోల్డ్‌మెడల్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీడీలు శరత్‌నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భాస్కరన్



మదనపల్లె సిటీ : రాష్ట్ర భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నూతన కార్యవర్గాన్ని శనివారం విజయవాడలోని యూటీఎఫ్ భవనంలో ఎన్నుకున్నారు. ఇందులో నిమ్మనపల్లె మోడల్ స్కూల్ హెడ్‌మాస్టర్ భాస్కరన్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈయన ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఆయన ఇన్‌స్పైర్, కౌశల్‌యోజన వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొడంతోపాటు సైన్సురంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపిక చేశారు.

ఉచిత పశువైద్య శిబిరం



టీకాలు వేస్తున్న డాక్టర్ విక్రమ్‌రెడ్డి

తంబళ్లపల్లె : పశువులకు సోకే వ్యాధుల పట్ల పాడి రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రంరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ సీకే దయ్యాలవారి పల్లెలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 77 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, 27 పశువులకు గర్భకోశ పరీక్షలతో చికిత్సలు చేశారు. 32 దూడలకు నట్టల నివారణ మందు తాపారు. పిడుదులు, గోమార్లు నివారణకు బూటాక్స్ స్ప్రే చేశారు. పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందు, జెవీవీఓ శ్రీనాథ్, సిబ్బంది పూర్ణిమ, శివానాయక్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ఎన్నో ప్రయోజనాలు



మహిళా పాడి రైతులతో శ్రీజ సంస్థ ప్రతినిధులు

పీలేరు రూరల్ : పాడి రైతులకు శ్రీజ సంస్థతో పలు ప్రయోజనాలు లభిస్తున్నట్లు పీలేరు ఏరియా ఆఫీసర్ శివకుమార్, ఏపీ జవహర్ తెలిపారు. శనివారం స్థానిక మండల సమాఖ్య వద్ద మహిళా పాడిరైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీజ సంస్థ ద్వారా కుప్పంలో కొత్త డెయిరీ, ఫీడ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రధాన మంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పాడి రైతులకు భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీవో రమేష్, సూపర్‌వైజర్లు నాగార్జున, మల్లికార్జున, మోహన్, రియాజ్‌ఖాన్, రెడ్డిప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికో దూడ లాభసాటి



పశువులకు వైద్య సేవలందిస్తున్న డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి

కలికిరి : ఏడాదికో దూడ రైతుకు లాభసాటి అని పశువైద్యాధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం వాల్మీకిపురం మండలం పత్తేపురంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. 27 ఆవులకు చూడి పరీక్షలు, 21 ఆవులకు గర్భకోశ వ్యాధి చికిత్స, 50 దూడలకు ఏలికి పాముల నివారణ, 140 ఆవులకు గోమార్లు, పిడులకు బొటాక్స్ స్ప్రే చేశారు. 35 ఆవులకు వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పేయ దూడలు పుట్టే విధంగా వీర్య నాళికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిమాన నేత పెద్దిరెడ్డి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్
- ఘనంగా రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

మదనపల్లె : ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్న నేత, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. శనివారం పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయం వద్ద యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నిసార్ కేక్ కట్ చేసి నేతలకు తినిపించి పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండ్లూరి షమీంఅస్లాం, మున్సిపల్ చైర్మన్ వరపన మనూజ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు అండగా, ప్రజలకు చేరువగా ఉండే అరుదైన నేతల్లో పెద్దిరెడ్డి ఒకరని అన్నారు.

మొక్కలు నాటిన జింకా

పెద్దిరెడ్డి జన్మదినం సందర్భంగా వైస్‌చైర్మన్ జింకా చలపతి ఎస్‌వీఆర్ లేఔట్‌లో మొక్కలు నాటారు. స్థానిక నాయకులతో వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్, మాజీ కౌన్సిలర్ బాల గంగాధర్‌రెడ్డి, రిచర్డ్, పవన్, ఎస్‌వీఆర్ లేఔట్ సంఘ ప్రతినిధులు రామచంద్రారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, బెంజిమిన్, నరసింహులు, సుధాకర్‌రెడ్డి, చలపతి, రాంనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎస్‌ఏ.కరీముల్లా, మున్సిపల్ కౌన్సిలర్ షబానా, 14వ వార్డు నాయకులు, స్థానికులతో కలిసి పెద్దిరెడ్డి జన్మదిన వేడుక నిర్వహించారు.

పెద్దిరెడ్డిని కలిసిన నాయకులు

కేవీపల్లె : రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైఎస్సార్‌సీపీ నాయకులు గజ్జెల శీనొరెడ్డి, మాజీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మీ హైదరాబాద్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని వగళ్లలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, నాయకులు జయరామచంద్రయ్య, సి.కె.యర్రమరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పి.ద్వారకనాథరెడ్డి, దిగవగళ్ల శ్రీనివాసులురెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, జగదీష్ రెడ్డి, యల్లయ్య, వేణురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహేష్ రెడ్డి, సోమురెడ్డి, ధనుంజయరెడ్డి, వేణుగోపాల్, నాగ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని నాయకుడు

పీలేరు రూరల్ : అలుపెరగని ప్రజా నాయకుడు మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఎంపీపీ సతీష్‌రెడ్డి,



మదనపల్లె: పేదలకు అన్నదానం చేస్తున్న నిసార్, నాయకులు



కేవీపల్లె : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ గజ్జెల శృతి

జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక పీఎల్‌ఆర్ అపార్ట్‌మెంట్‌లో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రారెడ్డి, నీరజ, అమరనాథరెడ్డి, ఎన్.వి. చలపతి, హరిత, పెద్దోడు, మహితా ఆనంద్, భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, చక్రధర్, లోకనాథరెడ్డి, షాకీర్, కాలనీ చిన్న, నరేంద్రరెడ్డి, భువనరెడ్డి, యల్లప్ప, వి.పి. రమేష్‌రెడ్డి, నాగభూషణం, వినోద్‌కుమార్‌గౌడ్, చిన్నబాబు, సురేంద్రరెడ్డి, లోకనాథరెడ్డి, లక్ష్మీ, నాగరాజమ్మ, రాజ్యలక్ష్మీ, రాజేశ్వరి, అరుణ, సఫూరా, నాగరాణి, నాగరాజనాయక్, విక్టరీ వెంకటరమణారెడ్డి, ప్రవీన్‌రెడ్డి, అబీద్, మునీర్, దావూద్, రియాజ్, సునీల్ రెడ్డి, షబ్బీర్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం : రామసముద్రంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గెవన్న, మాజీ కన్వీనర్ భాస్కర్ గౌడు, మదనపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డిపల్లి ఆనంద ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, రమణారెడ్డి, కెసి పల్లి ఈశ్వర్ రెడ్డి, ఆంజమ్మ, కృష్ణప్ప, శివ, దర్శన్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదినం

కలికిరి(వాల్మీకిపురం): వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినాన్ని వాల్మీకిపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్



పీలేరు రూరల్: ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వాల్మీకిపురం : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల పార్టీ కన్వీనర్ పులి శివకుమార్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, నరసింహారెడ్డి, ఆనంద్, నరసింహారెడ్డి, శ్రీధర్ రాయల్, సురేష్‌కుమార్‌రెడ్డి, మదన్మోహన్‌రెడ్డి, మహబూబ్ బాషా, రవి, రాజాబాబు, షామీర్, శ్రీనివాసులు, రమణ, చలపతి, సత్యపాల్‌రెడ్డి, ఇర్ఫాన్, విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో...

కలికిరి పట్టణంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా బీడీ కాలనీ ఎస్ఎస్ కల్యాణ మండపం సమీపంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు ఎస్టీడీ హరి, ఎంబ హనీఫ్, మధుసూదన్‌రెడ్డి, శివాజీ, ధనుంజయ, రిజ్వాన్, గంగయ్య, నరేష్, వెంకటపతి, ఇస్తియాక్ అహ్మద్, వాహీద్, గణేష్, గోపెమ్మ, జగన్‌మోహన్‌రెడ్డి, గోవిందురెడ్డి, భాను, శామ్యూల్, యుంగధర్ తదితరులు పాల్గొన్నారు.

కలకడ : కలకడలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను కన్వీనర్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి వ్యాపార సముదాయంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి షావత్ అల్లిఖాన్, పీలేరు నియోజకవర్గ మైనార్టీ సంఘం అధ్యక్షులు కెఎస్ మస్తాన్‌అహమ్మద్, మండల రైతు సంఘం అధ్యక్షులు వెంకటప్రసాద్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, జిలానీబాష, ఎంపీపీ శ్రీదేవిరవికుమార్, సద్దాం, హసన్‌ష, కుమార్ రెడ్డి, అబ్దుల్‌మూస, బయ్యన్న, బివినాయుడు, రెడ్డెప్పనాయుడు, జాఫర్, లక్ష్మన్న, మహబూబ్‌బాష, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వంక నీటి ప్రవాహం

- గోతులమయంగా మారుతున్న రోడ్డు



దిగువ తొట్లివారిపల్లె వద్ద జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న కొత్త చెరువు వంకనీరు



వంకనీటి ప్రవాహం ధాటికి రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంత

గుర్రంకొండ : జాతీయ రహదారి 340పైనే కొత్త చెరువు వంక నీరు ప్రవహిస్తుండడంతో రోడ్డు మొత్తం గోతులమయంగా మారుతోంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ దిగువతొట్లివారిపల్లె ఎన్‌హెచ్ 340 జాతీయ రహదారి వద్ద ఉంది. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే సమయంలో ఇరువైపులా కాలువలు నిర్మించలేదు. గ్రామానికి పక్కనే పెద్ద ఎత్తున కొండలు ఉన్నాయి. వర్షాలు కురిసినప్పుడు వర్షపునీరు మొత్తం గతంలో ఉన్న వంకల ద్వారా దిగువనున్న కొత్తచెరువులో కలిసేది. రోడ్డు నిర్మాణాలు చేసిన తరువాత కాలువలు నిర్మించకపోవడంతోపాటు గతంలో ఉన్న కొత్తచెరువు వంకలను పూడ్చివేశారు. ప్రస్తుతం రోడ్డుకిరువైపులా వంకలు ఉన్న ఆనవాళ్లు కూడా లేవు. దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా కొండల ప్రాంతం నుంచి వచ్చే నీటి ప్రవాహాలు జాతీయ రహదారిపైనే ప్రవహిస్తున్నాయి. గత నెలరోజులుగా జాతీయ రహదారిపైనే వర్షపు నీరు ప్రవాహంలా ప్రవహిస్తోంది. దీని కారణంగా జాతీయ రహదారి మధ్యలో పెద్ద ఎత్తున గోతులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు రోడ్డుకు మరోవైపు కోతలకు గురవుతోంది. రోడ్డు మధ్యలో ఉన్న గోతులు రాత్రిళ్లు కనబడక పోవడంతో వాహనాలు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నాయి. రోడ్డుపై ప్రవహిస్తున్న వంకనీరు కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకిరువైపులా కాలువలు నిర్మించి.. వంకనీరు రోడ్డుపై ప్రవహించకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



తరిగొండలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

గుర్రంకొండ : మండలంలోని గుర్రంకొండ, తరిగొండ గ్రామాల్లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ వారి ఆధ్వర్యంలో తరిగొండ ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈ సందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. చారిత్రాత్మక గుర్రంకొండ కోటలోని శ్రీ నృసింహ స్వామి ఆలయంలో వేకువజామున అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని స్వామి వార్లను దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ ఆగడాలను ఎండగడదాం

కలికిరి(వాల్మీకిపురం): రాష్ట్రంలో మితిమీరిన కూటమి ప్రభుత్వ ఆగడాలను ఎండగడదామని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వైఎస్సార్‌సీపీ అధిష్టానం నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకెళుతోందని, ఇందుకు క్షేత్ర స్థాయి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ఎంతో అవసరమన్నారు. అధిష్టానం పిలుపునిచ్చిన ప్రజా పోరాటాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. ప్రజలు తమకు దోచుకొని దాచుకోవడానికే అధికారమిచ్చారన్నట్లుగా కూటమి నేతలు అక్రమార్జనే ధ్యేయంగా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అక్రమ మద్యం తయారై ఏరులై పారుతున్నా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, లిక్కర్ అక్రమ దందాకు పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. పేదలకు సైతం వైద్య విద్య, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా తీసుకురావడమే లక్ష్యంగా గత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి, ఏడు కళాశాలలను పూర్తి చేశారని, అయినా ప్రస్తుత సీఎం చంద్రబాబు వాటిని ప్రైవేటుకు అప్పగించి పేదలకు వైద్య విద్య, ఉచిత వైద్యాన్ని దూరం చేస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు అనాలోచిత నిర్ణయాలను వెనక్కు తీసుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌కుమార్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, రమేష్, రవీంద్రారెడ్డి, నరసింహారెడ్డి, విజయ్, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుల్లేటి చెరువుపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

నూతన వధూవరులకు ఆశీర్వాదం

చింతపర్తి గ్రామం పుల్లేటిచెరువుపల్లికి చెందిన రెడ్డెప్పరెడ్డి కుమారుడు కరుణాకర్‌రెడ్డి వివాహం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి.. నూతన వధూవరులు సుప్రియ, కరుణాకర్‌రెడ్డిలను ఆశీర్వదించి అభినందించారు.

టపాసుల దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

మదనపల్లె రూరల్ : దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకే ఏర్పాటు చేయాలని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఫైర్ ఆఫీసర్ శివప్ప, వన్‌టౌన్ ఎస్‌ఐ అన్సర్‌బాషా, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ, రెవెన్యూ సిబ్బందితో కలిసి టపాసుల దుకాణాల ఏర్పాటుకు సంబంధించి సంయుక్తంగా పరిశీలించారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో 20, నీరుగట్టువారిపల్లె టిప్పుసుల్తాన్ గ్రౌండ్స్‌లో 16 దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు అందాయన్నారు. ఆయా ప్రాంతాల్లో గతంలో ఎప్పుడు, ఎలాంటి ప్రమాదాలు జరిగిన ఘటనలు లేవని నిర్ధారించుకున్నారు. టపాసుల దుకాణాల ఏర్పాటుకు సంబంధించి అనుమతులపై జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో తాము సమర్పించే నివేదికపై సబ్ కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారన్నారు. మిషన్ కాంపౌండ్, టిప్పుసుల్తాన్ గ్రౌండ్స్‌లో తప్ప మరెక్కడా షాపుల ఏర్పాటుకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బాలసుబ్రహ్మణ్యం, టపాసుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.



టపాసుల దుకాణ యజమానులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి

బాధ్యతలు స్వీకరణ

మదనపల్లె : మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జంగాల శివరాం శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిరాడంబరంగా బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉండగా, మార్కెట్ కార్యదర్శి జగదీష్, సహాయ కార్యదర్శి అభిలాష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయనను సత్కరించి అభినందించారు.

ఆలయంలో అభివృద్ధి పనులు




ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న ఫ్లోరింగ్ పనులు

మదనపల్లె సిటీ : స్థానిక అయ్యప్పనగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో భక్తుల సహకారంతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో కాంక్రీట్‌తో ఫ్లోరింగ్ పనులు చేస్తున్నారు. భక్తుల సౌకర్యం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. దాతలు ముందుకు రావడంలో ఫ్లోరింగ్ పనులు తుది దశకు వచ్చాయి. కోనేరు కట్టడానికి దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ నాయుడు, జర్మన్‌రాజు, హేమంత్ తెలిపారు. భక్తులు తోచినంత సిమెంటు, కంకర, ఇసుక, కూలీలకు వ్యయం ఇవ్వాలని కోరారు. ప్రతి శనివారం భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీకమాసం, అయ్యప్పమాలధారణ కార్యక్రమాలు జరుగుతాయని, ఇందుకోసం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

చురుగ్గా 'ఎంత చిత్రం కథ' షూటింగ్

పీలేరు రూరల్ : పీలేరు పరిసర ప్రాంతాల్లో 'ఎంత చిత్రం కథ' సినిమా షూటింగ్ నిర్మాణం చురుగ్గా జరుగుతోంది. వాయిపుత్ర క్రియేషన్స్ ముక్తా కిరణ్ సమర్పించు 'ఎంత చిత్రం కథ' చిత్ర సన్నివేశాలు ఊటుపల్లె సమీపంలోని మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో గత మూడు రోజులుగా చిత్రీకరిస్తున్నారు. ఎంఎస్ నాని అందించిన కథ ఆధారంగా నిర్మాతలు కిరణ్, సూర్య, జగదీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాకేష్ దర్శకత్వం వహిస్తున్నారు. మొదటి షెడ్యూల్ కడప పరిసరాల్లో చిత్రీకరించగా, రెండో షెడ్యూల్‌లోని కొన్ని సన్నివేశాలు పీలేరు పరిసర ప్రాంతల్లో చిత్రీకరిస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు. కర్మసిద్ధాంతం ప్రధాన కథాంశంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కథానాయకులుగా జగదీష్, సూర్య, కథానాయికగా మౌని, ప్రతినాయకుడి హరీష్ నటిస్తున్నారు. అలాగే పీలేరుకు చెందిన ఆల్ దిబెస్ ఖాదర్, రాధాకృష్ణ, విజయకుమార్, బాబ్జాన్ వివిధ పాత్రల్లో నటిస్తున్నారు. కెమెరామెన్‌గా సంజయ్‌జామ్ ఇన్ నాని, స్టంట్ మాస్టర్లుగా సురేష్, సుహేల్, తుఫాన్, డీవోపీ ఎడిటర్ రాఖీ, కో–డైరెక్టర్ స్టానీ పని చేస్తున్నారు.



'ఎంత చిత్రం కథ' సినిమాలో ఓ సన్నివేశం చిత్రీకరణ

ఏపీ సూపర్ కప్ పెన్నా జోన్ టీం ఎంపిక

మదనపల్లె సిటీ : ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జీఆర్టీ మైదానంలో శనివారం సూపర్ కప్ పెన్నా టీం ఎంపిక చేశారు. ఎంపికకు అన్నమయ్య, వైఎస్సార్ కడప, సత్యసాయి జిల్లాల నుంచి ఫుట్‌బాల్ క్రీడాకారులు సుమారు 60 మంది హాజరయ్యారు. వీరికి మూడు మ్యాచ్‌లు నిర్వహించి 30 మందిని ఎంపిక చేశారు. వీరు వారం రోజుల పాటు శిక్షణ ఇస్తారు. నవంబర్ మొదటి వారంలో కృష్ణా జిల్లా మైలవరంలో జరిగే ఏపీ సూపర్ మొదటి దశ రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని పెన్నా జోన్ కోఆర్డినేటర్ మురళీధర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్‌కుమార్, టౌన్‌బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, హెచ్‌ఎం రామా, జీఆర్‌టీ స్కూల్ కరస్పాండెంట్ జగన్‌మోహన్, సెలక్షన్ కమిటీ సభ్యులు జాన్ కమలేష్, సలీం, అబ్దుల్లా, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



సూపర్‌కప్ పెన్నా టీంకు ఎంపికైన ఫుట్‌బాల్ క్రీడాకారులు

13న ధర్నాను విజయవంతం చేయండి

పీలేరు రూరల్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో ఈ నెల 13న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కోట దానియల్ మాదిగ తెలిపారు. శనివారం పీలేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తి కె.ఆర్.గవాయ్‌పై దాడి జరగడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు గండికోట వెంకటేష్, రెడ్డెప్ప, వెంకటరమణ, కృష్ణయ్య, ఆర్.వెంకటరమణ, బాలసుబ్రమణ్యం, చరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోట దానియల్

బస్టాండా.. పార్కింగ్ స్టాండా!



ఆర్టీసీ బస్టాండు పార్కింగ్ స్టాండు వద్ద అధిక సంఖ్యలో వాహనాలు

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ద్విచక్రవాహనాలు ఎక్కడపడితే అక్కడ ఉంచుతున్నారు. పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో పెట్టకుండా రోడ్లపై అడ్డదిడ్డంగా పెడుతున్నారు. పార్కింగ్ స్టాండు ఎదుటే వందలాది వాహనాలు రోడ్లపై ఉంచడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిపోలోకి వచ్చే బస్సులు నిలపాలన్నా, ప్రయాణికులు నడిచి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారింది. పార్కింగ్ స్టాండు సగం పైగా రోడ్డును ఆక్రమించారు. ఆర్టీసీ అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

రాయచోటి అర్బన్ : పేదలకు మెరుగైన వైద్యాన్ని, వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే, ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం రాయచోటిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్లను నాయకులతో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అంతకుముందు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు తన బినామీలకు మంచి చేయడం కోసమే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కూటమి పాలనపై ప్రజల్లో భ్రమలు తొలిగాయని, అన్ని రంగాల్లో విఫలమైందని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలన్నీ పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. మెడిసిన్ విద్య కోసం పేద విద్యార్థులు లాంగ్ టర్మ్ కోచింగ్‌లు తీసుకుని లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని, అటువంటి వారికి వైద్య విద్య ఉచితంగా అందించాలని వైఎస్ జగన్ సంకల్పించారని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి జాఫర్ అలీఖాన్, మున్సిపల్ సెల్ కమిటీ కార్యదర్శి రియాజుర్ రెహ్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి విజయభాస్కర్, ఎస్‌కే హుస్సేన్, మహిళా విభాగం నాయకులు జానం రాధ, కౌన్సిలర్లు అల్తాఫ్, ఈశ్వర్ ప్రసాద్, ఫయాజ్ బాషా, నాయకులు శ్యామ్ కుమార్, జానం రవీంద్ర యాదవ్, కొత్తమీర ప్రసాద్, అసద్ ఖాన్, బుజ్జిబాబు, షబ్బీర్, రిజ్వాన్, అమీర్, నవాజ్, ఇమ్రాన్, రవనభ్, అమీర్, హబీబ్‌ఖాన్, క్రిష్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిజాయితీగా ఉండాలి

కలకడ : ఆటో డ్రైవర్లు నిజాయితీగా, ఆదర్శవంతులుగా ఉండాలని ఎస్‌ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ తయారు చేయించి అందజేసిన ఆటోడ్రైవర్ల గుర్తింపు కార్డులు ఎస్‌ఐ రామాంజనేయులు అందజేసి మాట్లాడారు. ఆటోడ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని పేర్కొన్నారు. ఆటో రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. ఓవర్ లోడ్‌తో ప్రయాణికులను తరలించరాదని సూచించారు. నిబంధనలు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు జలాలుద్దీన్, మున్నా, బాషా, బాబు, గౌష్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎస్‌ఐ రామాంజనేయులు